# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

మంగళవారం
17.03.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు

## బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్

### మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న

జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి

## వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM

TELANGANA ANDHRAPRADESH
TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# పశువులకు టీకాలు తప్పనిసరి

వాస్తవం : దౌల్తాబాద్

పశువులను అంటువ్యాధుల నుంచి రక్షించుకోవాలంటే రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి పరశురాములు సూచించారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు (ఖీవీణ) వంటి అంటువ్యాధులు సోకినట్లయితే రైతులకు ఆర్థికంగా భారీ నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ వ్యాధులు ఒక పశువునుంచి మరొక పశువుకు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమన్నారు. రైతులు తమ వద్ద ఉన్న ఆవులు, ఎద్దులు, గేదెలు వంటి పశువులను తప్పనిసరిగా టీకా కార్యక్రమానికి తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా టీకాలు వేయించడం ద్వారా పశువులు ఆరోగ్యంగా ఉండటం



తో పాటు పాల ఉత్పత్తి కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్యాధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ రమేష్, ఉప సర్పంచ్ బాలకృష్ణ వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం



కమ్మల విమల సత్యనారాయణ శర్మ కుటుంబ సభ్యులు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామ దేవత అయినటువంటి శ్రీనుకాంబిక అమ్మవారిని ప్రతి ఏటా ఎంతో గొప్పగా పూజలు నిర్వహించి చివరి రోజున మాలాధారణ వేసుకున్న భక్తులు చూలాలు వేసుకొని ఊర్లో వాడవాడల తిరుగుతూ గ్రామం మొత్తం ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ఉదయం వేద బ్రాహ్మణులు కమ్మల విమలబి సత్యనారాయణ, ఫణిదర్ శర్మ ,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం పూజా కార్యక్రమాలకు వచ్చినటువంటి భక్తులకు గ్రామ ప్రజలకు స్వాములకు కమ్మల విమలబి సత్యనారాయణ శర్మ వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వేద బ్రాహ్మణులు కమ్మల విమలబి సత్యనారాయణ శర్మ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు కమ్మల విమలబి సత్యనారాయణ శర్మ ,శశిధర్ శర్మ, జగదీష్ శర్మ, పనిధర్ శర్మ, దంపతులు వారి కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్, ఉప సర్పంచ్ ఉష, ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు, ప్రధాన కార్యదర్శి మురుగేషన్ రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై పట్టించుకోని పాలకులు

వాస్తవం : హన్మకొండ

దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్ రొంటాల దేవా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు గడుస్తున్నా దళితుల సమస్య లను పాలకులు పట్టించుకోకుండా పోతున్నారు, ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, అమలులో జాప్యం చేస్తున్నారు.అలాగే జనాభా ఆధారంగా బడ్జెట్లో 20 శాతం నిధులను దళితులకు కేటాయించాల్సింది పోయి కేటాయించిన నిధులలో కోతలు పెడుతున్నారు.మరియు దారి మళ్లిస్తున్నారు, దళితులు ఈ విషయాలపై ఎన్నోసార్లు ధర్నాలు, రాస్తారోకోలు ,కలెక్టర్ల దగ్గరికి కూడా వెళ్లి ఫిర్యాదు చేసిన పట్టించుకున్న నాధుడే లేడు, మరియు ప్రైవేట్ రంగాలలో దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలి'ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలి ,నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి, దళితులపై జరుగుతున్నటువంటి దాడులు దౌర్జన్యాలు అంటరానితనాన్ని తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు, భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు సామాజిక ,ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలని వారు కోరారు, దళితులకు విద్యా హక్కు, భూమి హక్కు ,మరియు ఉపాధి అవకాశాలు, కల్పించాలని వారన్నారు, కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు దాటిన మేనిఫెస్టోలో పెట్టినటువంటి దళితులకు అంబేద్కర్ హస్తం కింద 12 లక్షల రూపాయల ఇప్పటివరకు మంజూరు చేయలేదు అసెంబ్లీలో దాని ఊసే లేదు ఇప్పటికైనా మార్చి 16 నుండి జరగబోయేఅసెంబ్లీ సమావేశాలలో అంబేద్కర్ హస్తం కింద దళితులకు 12 లక్షల రూపాయల గూర్చి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ,పెండింగ్లో



ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ,మరియు అత్యధికంగా పేదలు ఇల్లు లేని వారు దళితు లే ఉన్నారు కాబట్టి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో 50 శాతం ఇండ్లను దళితులకే కేటాయించాలని మరియు ఎస్సీ, ఎస్టీ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే బడ్జెట్లో ప్రవేశపెట్టాలని ఎందుకంటే ఈ రియంబర్స్మెంట్ కట్టకుండా ప్రవేట్ కాలేజీల యాజమాన్యాలు డిగ్రీలు పూర్తయినా కూడా పట్టాలు చేతికి ఇవ్వకుండా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను నానా ఇబ్బందుల కు గురి చేస్తున్నారు, తక్షణమే శ్రీరాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్లో వీటికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి విద్యార్థులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు, పై విషయాలపై దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి ఇనూరా జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్. (DHPS) ధర్మసాగర్ మండల్ కార్యదర్శి రాజారపు రత్నం. తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ భూమిలో ప్రైవేటు వ్యక్తులుకబ్జాకు ప్రయత్నం



ప్రజావాణిలో పూజారి ఫిర్యాదు

వాస్తవం : ఆందోల్

దేవాదాయ భూమిలో ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని దాని అడ్డుకోవాలని ఆందోల్ మండలం కిచ్చన్నపల్లి గ్రామ వెంకటేశ్వర స్వామి పూజారి అందోల్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామంలోని దేవాదాయ భూమిలో ఏదో మరమత్తులు చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని దాని అడ్డుకోవాలని ఆయన తాసిల్దారును కోరారు.అలాగే జోగిపేట పట్టణంలో ఎస్టిఎల్ బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకోవాలని 9వ వాడు మాజీ కౌన్సిలర్ గాజుల అనిల్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంతర్గాం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు బీరువాను ప్రధానం

1988-89 పదో తరగతి పూర్వ విద్యార్థులు రాబోయే కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు వస్తాం

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1988బి89 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వారి జ్ఞాపకంగా వారు చదువుకున్న పాఠశాలకు బీరువాను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో మాతోటి సోదర,సోదరిలకు,వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, గ్రామంలో, మండలంలో ఉన్నటువంటి నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చిన కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఎవరికి ఏ ఆపద వచ్చిన మాకు తెలపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరి



షత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏకాంబరం, ఓదెల వేణుగోపి, ధరణి శ్రీనివాస్, పెండ్రు శ్రీనివాస్ రెడ్డి, గరిమెళ్ళ సురేష్, బోడకుంట శ్రీనివాస్, ఇండిబెల్లి రవీందర్, కారు శ్రీనివాస్, జమ్ముల నాగలక్ష్మి, మేకల అరుణ, ఇండిబెల్లి రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఆరోగ్యానికి మట్టి పరీక్షలు అవసరం



వాస్తవం : దౌల్తాబాద్

భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మట క్లస్టర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి శాంపిల్స్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలంటే ముందుగా భూమి స్వభావాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. అందుకోసం ప్రతి గ్రామం నుంచి మట్టి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపుతున్నామని తెలిపారు. ప్రయోగశాలలో భూమిలో ఉన్న ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాలు, లోపాలను పరీక్షించి రైతులకు వివరాలు అందిస్తామని అన్నారు. ఆ వివరాల ఆధారంగా రైతులు ఎలాంటి ఎరువులు ఎంత మోతాదులో వాడాలో సూచనలు ఇస్తామని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమిలో అవసరమైన పోషకాల స్థితి స్పష్టంగా తెలుస్తుందని, అనవసరంగా ఎరువుల వాడటం తగ్గుతుందని చెప్పారు. దీంతో రైతుల ఖర్చులు తగ్గడంతో పాటు పంటల దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా భూమి సారాన్ని కాపాడుకోవడానికి మట్టి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుతం దొమ్మట క్లస్టర్ పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో ప్రతి గ్రామం నుంచి నిర్దిష్ట సంఖ్యలో మట్టి నమూనాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఈ నమూనాలను సమగ్రంగా పరీక్షించి భూమి ఆరోగ్య కార్డులు ఇవ్వడం ద్వారా రైతులకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొమ్మట సర్పంచ్ అంజయ్య, రైతులు రాజు, నర్సింలు, రాజశేఖర్, కరుణాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలపై నిరసన తెలిపిన బీజేపీ





వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ బీజేపీ కార్యకర్తలు ఎల్లారెడ్డిపేట మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో మండల బీజేపీ అధ్యక్షుడు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న వడ్లకు బోనస్, వృద్ధాప్య పింఛన్లు, మహిళలకు ?2500 ఆర్థిక సహాయం, ?500కే గ్యాస్ సిలిండర్లు, చదువుకున్న విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని ప్రభుత్వం గద్దెనెక్కిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని మండల అధ్యక్షుడు రేపాక రామచంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో గత రెండున్నర సంవత్సరాలుగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని, అలాగే వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్షన్లు వెంటనే చెల్లించాలని, స్థానికంగా నిర్లక్ష్యానికి గురైన 100 పడకల హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మొన్నటి వరకు మున్సిపాలిటీ ఎన్నికలలో హామీల వర్షం కురిపించి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను స్థానికంగా చేస్తానని ఇచ్చిన హామీలను స్థానిక మున్సిపాలిటీలో పేరుకపోయిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని. వర్ధన్నపేట తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన బీజేపీ శ్రేణులు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, నాయకులు నాంపల్లి యాకయ్య, పెద్దురి రాజ్ కుమార్, కుందూరు మహేందర్ రెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షులు పెండోట, అదుప రాజు, రాజు,కృష్ణవేణి, రంజన్ ,సంపత్ దేవేందర్ రావు, ఇల్లంద శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్, చెంగల చిరంజీవి, బండారు ప్రశాంత్ , కొండేటి బాబు, వినోద్, పాల్గొన్నారు.

# మృతి చెందిన ఉద్యమకారుడి కుటుంబాన్ని ఆదుకుంటాం



### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు గిరిపల్లి గ్రామానికి చెందిన నేశీటూరి మల్లేశం అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా, సోమవారం బాధిత కుటుంబ సభ్యులను గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేశం మృతి పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి ఆయన ఆర్థిక సహాయం అందించగా, ఆయన వెంట గ్రామ సర్పంచ్ పోసాని రమేష్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### ప్రజావాణికి 142 దరఖాస్తులు స్వీకరణ

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు కాలయాపన చేయకుండా పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 142 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 56, డీఆర్డిఓకు 20, జిల్లా పంచాయతీ కార్యాలయం కు 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బి, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్టర్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణి కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డిఓలు వెంకటేశ్వర్లు, రాధా బాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190


వాస్తవం

వాస్తవం



# ఇది..మా ఊరి దారి జర చూడుర్రి...

**నమ్మి ఓట్లు వేసి, దారి కోసం పాట్లు పడుతున్న అమాయకపు పల్లె ప్రజలు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ..మోక్షం దక్కని గుంతల దారి, సమస్య చక్క దిద్దండంటూ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేత**






వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని పొడై.. రాళ్లు తేలి అధ్వానంగా మారిన రహదారులను నూతనంగా నిర్మించాలని మందమర్రి ఎంపీడీవోకి ,ఆ పల్లె వాసులు వినతిప త్రం అందజేశారు .వివరాల్లోకి వెళితే ..మండలంలోని ఆదిల్ పేట దగ్గర ప్రారంభమై రోడ్డు జైపూర్ మండలంలోని రసూల్ పల్లె గ్రామం వద్దకు వెళ్లినటువంటి ప్రధానమైనటువంటి రో డ్డు నూతనంగా నిర్మించాలని కోరుతూ..ఆదిల్ పేట దగ్గర ప్రారంభమై జైపూర్ ఎక్స్ రోడ్ కి వెళ్లేటువంటి ప్రధానమైనటు వంటి రోడ్డు 2018 లో జెసిబి తో రోడ్డు తీసేయడంతో రోడ్డు మీద కంకర తేలి వాహనదారులు జారి పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతిసారి ఎన్నికలకు ముందు పనులు ప్రారంభించి వదిలేయడంతో ప్రయాణికులు రాత్రి వేళల్లో వర్షం కురిసినప్పుడు ఆ గుంతలలో పడి ప్రాణాలు సైతం కోల్పోవా ల్సి వస్తుంది .ద్విచక్ర వాహనాలపై చిన్న పిల్లలతో వెళ్ళినప్పు డు ఆ కంకర రాళ్లలో బండి జారి పడితే.. ప్రయాణికులకు వారి పిల్లలకు చేతులు, కాళ్లు విరిగి ఆసుపత్రి పాలైన సంద ర్భాలు కోకొల్లలు.. అంతేకాకుండా దాదాపు 7 గ్రామాలకు సంబంధించినటువంటి ఇది ప్రధానమైనటువంటి రహదారి ఆదిల్పేట్ గ్రామం దగ్గర ప్రారంభమై ..పొన్నారం, గుడిపల్లి (వెంకటాపూర్) ,కాన్కూర్, ముదిగుంట, మిట్టపల్లి, రసూల్ పల్లె, వయా.. జైపూర్ కు కలిసేటువంటి ప్రధాన రహదారి, ఈ రహదారి గుండా కల్వర్టులు కూడా శిథిలావస్థలో ఉన్నా యి. ఏ క్షణం, ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయం గు ప్పెట్లో ప్రయాణం కొనసాగిస్తున్నారు. వర్షం వస్తే.. ఈ కల్వ ర్టులలో మనుషులు పశువులు కొట్టుకపోయే ప్రమాదం పొం చి ఉందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా.. రహదారి సమ స్యపై కాలయాపన చేయకుండా వెంటనే స్పందించి మా గ్రా మాల రోడ్డును పూర్తిస్థాయిలో నూతనంగా నిర్మించాలని చెప్పి ఏడు గ్రామాల ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో.. దేవరనేని సంజీవరావు మందమర్రి మండల ఇన్చార్జ్ ,గిర్నాటి జనార్ధన్ బీజేపీ రూరల్ అధ్యక్షులు, వంజరి వెంకటేష్ ప్రధాన కా ర్యదర్శి,కర్రె రాజయ్య మాజీ ఉపసర్పంచ్ ,మిట్టపల్లి ప్రదీప్ కుమార్ కోశాధికారి, బోర్లకుంట లక్ష్మణ్ ఉపాధ్యక్షుడు, సల్లూ రి సుధాకర్ వార్డ్ మెంబర్ ,దుర్గం మల్లేష్ శక్తి కేంద్రం ఇన్చా ర్జ్,దుర్గం శ్యామ్ వార్డ్ మెంబర్,నామాసాని చంద్రశేఖర్ వర్డ్ మెంబర్, మంద శ్రీనివాస్ కార్యదర్శి ,దశరథంగౌడ్ సారంగ పల్లి గ్రామ అధ్యక్షుడు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

**లక్ష్యం ప్రకారం ముందుకు సాగాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై సమీక్ష**





వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూ న్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు నిర్వహించే ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చే యాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదే శించారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అ ధికారులు, మండల అధికారులతో కలెక్టర్ సోమవారం సమీ క్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....ప్రజా పాలన--ప్రగతి ప్ర ణాళిక లో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయా లని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మ హిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగం గా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్ప టికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఈసమావేశంలో ఆర్ డి ఓ లు వెంకటేశ్వర్లు, రాధా బాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్



**రిమాండ్‌కు తరలింపు**

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన పాత నేరంలో కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితులను ఈరోజు అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.కేసు వివరాలు:గత 2024 సంవత్సరంలో కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదై న ఒక కేసులో ఈ క్రింది వ్యక్తులు నిందితులుగా ఉన్నా రు.ఎ.1: కారద కుమార్ అలియాస్ కొమురయ్య (38 సం॥), తండ్రి: అంకయ్య. ఎ.2: కారద బాపు (35 సం॥ ), తండ్రి: మదునయ్య.(నివాసం: కొండంపేట గ్రామం, కోటపల్లి మండలం, మంచిర్యాల జిల్లా) పై నిందితులిద్ద రూ కేసు నమోదైనప్పటి నుండి గౌరవ కోర్టు వాయిదాల కు క్రమం తప్పకుండా హాజరుకాకుండా పోలీసుల కళ్ళు గప్పి తప్పించుకు తిరుగుతున్నారు. వీరి ప్రవర్తనను గమనించిన చెన్నూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వీరిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్.బి డబ్ల్యు) జారీ చేశారు.ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, కోటపల్లి పోలీసులు పక్కా సమాచారంతో నిందితులను ఈరోజు పట్టుకున్నారు. అనంతరం వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు వారికి రిమాండ్ విధిం చింది.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్య



వాస్తవం : చందుర్తి

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర ఏళ్లు దాటిన పిల్లలకు ఉచితం గా ఆకర్షణీయమైన ఆటపాటలతో కూడిన ప్రీ ప్రైమరీ (ఎల్ కేజీ, యూకేజీ) విద్యను చందుర్తి మండలం కిష్టం పేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రైవేట్ స్కూలుకు దీటుగా ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా సోమవారం చిన్నారులకు కావా ల్సిన పలక, బలపం, పెన్సిల్, ఆకర్షణీయమైన ఆట వస్తు వులను అందించి తరగతి ప్రారంభించారు.ఈ సందర్భం గా హాజరైన గ్రామ సర్పంచ్ మొకనపల్లి దేవరాజు మాట్లా డుతూ... గ్రామీణ, పేద విద్యార్థులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపసర్పంచ్ అంబిరి మంజుల- మహేష్, ఉపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి, చిన్నారి విద్యార్థినివిద్యార్థులు, గ్రా మస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర సర్కార్

**పూజ్య మహాత్మా గాంధీ పేరును తొలగించడం సిగ్గుచేటు**

**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డి**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గ్రామీణ ప్రాంత కూలీలు, నిరుపేద రైతుల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రశీ లోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి విమర్శించారు. వర్గల్, తునికి ఖల్సా, తునికి మక్త, మీనాజీపేట్, శాకారం, అంబర్ పేట గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ కూలీలతో విధానసభలు ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చాలనే దుర్బుద్ధితో విబి జి రాంజీ పేరుతో కేంద్ర నిధుల్లో కోత విధించి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర సర్కార్ 40 శాతం నిధులు సమకూర్చాలని పేర్కొంటున్నట్లు ఎద్దేవా చేశారు. వ్యవసాయ కూలీలు , కార్మికుల హక్కులు, వ్యవసాయ అనుబంధ పనులు తొలగించి జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. అయితే నిరుపేద రైతులు, వ్యవసా కూలీలు, గిరిజనులు, కార్మికుల ఉపాధి కరువైన సందర్భంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని చేపట్టి కడుపునిండా భోజనం పెట్టినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే లక్ష్యంతో ఉన్న కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ ఉపాధి హామీ కూలీలతో విధాన సభలు, సమావేశాలు నిర్వహించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేష్, సర్పంచులు, ఉప సర్పంచ్లు విజయలక్ష్మి యాదగిరి, కొండగళ్ల గణేష్, కుమార్ యాదవ్, కుమార్, గోరెమియా, టేకులపల్లి గోవర్ధన్ రెడ్డి,గంగుమల్ల లక్ష్మి, సహదేవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు పంజాల సాయి గౌడ్, నేతలు గంగుమల్ల కొండల్ రెడ్డి, నీల శ్రీనివాస్, పాషా భాయ్, యాదగిరి,పొన్నాల నర్సారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ కోసం భూ సేకరణకు రైతులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**భూమి కోల్పోయే రైతులకు ప్రభుత్వ అండ**

**చెబర్తి, అల్రాజీపేట, పిర్లపల్లి, ఇటిక్యాల రైతులతో సమావేశం**

**త్వరితగతిన నష్టపరిహారం అందేలా చర్యలు**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. భూ సేకరణ ప్రక్రియకు రైతులు సహకరించాలని ఆమె సూచించారు. సోమవారం గజ్వేల్ సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న జగదేవ్‌పూర్ మండలం చెబర్తి, అల్రాజీపేట, పిర్లపల్లి, ఇటిక్యాల గ్రామాల రైతులతో ఆర్బిట్రేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గజ్వేల్ నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్ వెళ్లడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి దోహదం అవుతుందని తెలిపారు. ప్రజా అవసరాల కోసం భూమిని ఇవ్వడానికి ముందుకు వచ్చిన రైతుల సహకారం అభినందనీయమని అన్నారు. భూమిని త్యాగం చేస్తున్న రైతులకు ప్రభుత్వం తరపున అందాల్సిన నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోదయోగ్యమైన పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు భూమి అప్పగింతకు సహకరిస్తే అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.ఈసమావేశంలో ఆర్డీఓ చంద్రకళ,తహసిల్దార్ నిర్మల తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్‌లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



వాస్తవం : సిరిసిల్ల

జిల్లాలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సు లతో రూపొందించిన పోస్టర్ లను రాజన్న సిరిసిల్ల జిల్లా కలె క్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు.జిల్లా సమీకృత కార్యా లయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో బిఎస్ సి, బి కాం, బి ఎ, తదితర కోర్సుల వివరాలతో సిద్ధం చేసిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు.త్వరలో దోస్త్ వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులు, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, అడ్మిషన్ ఇంచార్జి జి శ్రీధర్ రావు, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐ క్యూ ఏ సీ కో-ఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్, డాక్టర్ కె శారద, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, డాక్టర్ కె వై కరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆఫీస్ ఇంచార్జి గోపికృష్ణ, రమేష్ కుమార్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ గుర్తించాలి



వాస్తవం : కాటారం

ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఙఖఫ్) హర్షం వ్యక్తం చేసినట్లు కాటారం మండల ఉద్యమకారుడు జావేద్ ఖాన్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, హెల్త్ కార్డులు, ఉద్యమకారుడి ఐడి కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.కేవలం జైలుకు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదైన వారినే కాకుండా ఉద్యమంలో పోరాటం చేసిన విద్యార్థి నాయకులు, ఇతర ఉద్యమకారులను కూడా పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ ఏర్పాటు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తదితర నాయకులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# దౌల్తాబాద్ పశువుల సంత వేలం



## తై బజార్ బుధవారానికి వాయిదా

వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పశువుల సంత, తై బజార్‌కు సంబంధించిన వేలంపాటను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అనురాధ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించే ఈ వేలంలో స్థానిక వ్యాపారులు, ఆసక్తి గల వ్యక్తులు పాల్గొన్నారు. పశువుల సంతకు సంబంధించిన వేలంలో మొత్తం ఆరుగురు వ్యక్తులు పోటీ పడగా మండల పరిధిలోని ముబారస్పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని స్వామి గౌడ్ రూ.1,80,000కు పశువుల సంతను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారులు వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.అదేవిధంగా తై బజార్‌కు సంబంధించిన వేలంపాటను కూడా నిర్వహించారు. అయితే ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర రూ.4,05,700 ఉండగా వేలంలో కేవలం రూ.3,12,000 మాత్రమే పలకడంతో కనీస ధరకు చేరుకోకపోవడంతో తై బజార్ వేలాన్ని వాయిదా వేసినట్లు సర్పంచ్ అనురాధ రమేష్ తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే తక్కువగా రావడంతో గ్రామపంచాయతీ ఆదాయం తగ్గే అవకాశం ఉండటంతో వేలంపాటను బుధవారానికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.బుధవారం మళ్లీ తై బజార్‌కు సంబంధించిన వేలాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు బుధవారం హాజరై వేలంలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# అంబేద్కర్ విగ్రహ గద్దె కూల్చడం దురదృష్టకరం

**యువతపై నమోదు చేసిన కేసులు వెంటనే ఎత్తివేయాలి**

**అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వాలి**

**జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆయన విగ్రహ ఏర్పాటుతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. వర్గల్ మండలం నాచారం వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దె కూల్చిన ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అట్టడుగున నిలిచిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి వర్గాల అభ్యున్నతికి కృషి చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేయగా, అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు చెప్పారు. అయితే అందరి ఆరాధ్యదైవమైన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గద్దె నిర్మాణ నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేయడం భావ్యం కాదని పేర్కొంటూ రహదారికి సమీపంలో విగ్రహ ఏర్పాటును స్వాగతిస్తూ సంబంధిత అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు. సున్నితమైన ఇలాంటి అంశాన్ని ఏకపక్ష నిర్ణయాలతో పరిష్కరించలేరని, అన్ని వర్గాలతో చర్చించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంపై యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు త్వరితగతిన స్పందించి చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండుగళ్ల కిషన్, జిల్లా అధ్యక్షులు ముకద్దశీ సుధాకర్, నాచారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లడ్డు ప్రసాద కేంద్రం తనిఖీ



వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లడ్డు ప్రసాద తయారీ కేంద్రాన్ని ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి  సోమవారం తనిఖీ చేశారు.లడ్డు ప్రసాదం తయారి విధానం, బరువు, నాణ్యత ప్రమాణాలను ఆమె పరిశీలించారు. భక్తులకు అందించే ప్రసాదం శుభ్రతతో, నాణ్యతతో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వంటశాలలో పనిచేస్తున్న సిబ్బంది హెడ్ క్యాప్స్, శుభ్రత నిబంధనలు పాటిస్తున్నారా? లేదా అని పరిశీలించారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే ఫైర్ ఎక్స్టింగ్విషర్లు సరిగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈతనిఖీలో ఆలయసిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు హాజరైన రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



వాస్తవం : చర్ల

చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు  మేడిచర్ల సూర్యారావు  సతీమణి మేడిచర్ల  నీలవేణి  ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో సోమవారం దశదినకర్మ కార్యక్రమానికి  తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్  పొదెం వీరయ్య హాజరై, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, ఎర్రంకి బాబ్జి, జవ్వాది రవి కుమార్, చీమకుర్తి భద్రం, పరుచూరి రవికుమార్, మెడిచర్ల కుమార్, ఏఎంసి  చైర్మన్ ఇర్ప శ్రీనువాసరావు, చర్ల మేజర్ గ్రామపంచాయతీ  సర్పంచ్  పూజారి సామ్రాజ్యం,  పెద్దాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్గుపెద్దాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ మంగ,చర్ల ఉప సర్పంచ్ కాపుల కృష్ణర్జునరావు, ఆత్మ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, బండి వేణు, పెద్దిరెడ్డి, మడకం పద్మ, యలకం నరేంద్ర, ఆవుల శ్రీను, పుల్లారావు, రాయుడు, పండు, వానపల్లి శ్రీరామ్మూర్తి, భద్రాచలం నియోజకవర్గ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు, తమ్మల్ల వెంకటేశ్వరరావు, రౌతు నరసింహారావు,దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్, మధు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండ



వాస్తవం : చందుర్తి

మృతుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచి సోమవారం ఆర్థిక సహాయంతో పాటు వంట సామాగ్రి అందించారు.చందుర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-1998 పదో తరగతి బ్యాచ్ కు చెందిన  తమ చిన్ననాటి స్నేహితుడు రాజూరి వీరచారి ఇటీవల మృతి చెందగా, దిశ దశ కర్మ కు నయా పైసలేని పరిస్థితిని చూసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. వంట సామాగ్రా అందించారు.వీరచారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తన చిన్ననాటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.

# కారణమేదైనా..యుద్ధం ప్రపంచం మనగడకు విరుద్ధం

**ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ యుద్ధం ఆపాలంటూ రాస్తారోకో**

**గ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరను వెంటనే తగ్గించాలి**

**బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలంటూ మందమర్రిలో నిరసన**

**సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**



వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో మందమర్రి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి, పెరిగిన గ్యాస్,  నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని  నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బీమనాథుని సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ.. తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం పొరుగు దేశాల ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బంధించడంతో ఆగకుండా .. ప్రస్తుతం ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి, ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నా.. భారత ప్రధాని నరేంద్రమోడీ ఆమెరికాను పల్లెత్తు మాట అనకుండా ..ఎవరి దగ్గర చమురు కొనాలో ఆమెరికా అధ్యక్షుడి అనుమతి తీసుకోవాల్సి రావడం ఆమెరికాకు దాసోహమై దేశ స్వారభౌమత్వాన్ని మంటగలిపారని ఆక్షేపించారు. ఓవైపు యుద్ధం నడుస్తున్న భారతదేశం వద్ద గ్రాస్, పెట్రోల్  నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరం చూపెట్టి ,ఇప్పుడు ఒక్క సారిగా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని ,గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ.60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడం తో.. హోటల్స్, హాస్టల్స్ మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపురించి ప్రజలు ,చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్యబట్టారు .ఇది పూర్తిగా ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ..సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామేర దుర్గరాజ్,జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు,వనం సత్యనారాయణ, మామిడి గోపి,ఎగుడ మొండి, సిపిఐ నాయకులు రాయబారపు వేంకన్న , బండారి రాజేశం, మేరుగు రాజేశం,ఆంథోనీ దినేష్, కే దేవానంద్, దొంతుల రాజం, దాసరి జనార్దన్, ఉప్పులేటి తిరుపతి,గుమ్ముల శ్రీనివాస్, గడ్డం సంతోష్, అవుల దుర్గ ప్రసాద్, దబ్బేట అరుణ్, హమాలి కార్మికులు, సంపత్, పోశం, సుమన్ ,తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం సాకుతో గ్యాస్, పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచొద్దు

**సామాన్య ప్రజలపై భారం మోపితే ఎంత మాత్రం సహించం**
**గజ్వేల్ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి శివలింగ కృష్ణ**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

యుద్ధం పేరుతో గ్యాస్, పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచొద్దని సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ పేర్కొన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ లేబర్ కోడ్లను తెచ్చినట్లు విమర్శించారు. అలాగే యుద్ధం సాకుతో గ్యాస్ ధర పెంచొద్దని, అలాగే సామాన్య ప్రజలకు గ్యాస్ అందుబాటులో ఉంచాలని డిమాండ్



చేశారు. సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద చర్యలకు వ్యతిరేకంగా, అలాగే ఇరాన్ పై ఆదిపత్యం కోసం చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. యుద్ధ చర్యలతో ప్రపంచ శాంతికి భంగశీ కలుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఐక్యరాజ్యసమితి చర్యలు చేపట్టాలని కోరారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ దేశశీ ఇరాన్ పై దాడులు చేస్తుండడంతో అత్యంత విలువైన ఆయిల్ నిల్వలు ధ్వంసమై ఉత్పత్తికి తీవ్ర నష్టం కలుగుతుందని చెప్పారు. ఆయిల్ నిక్షేపాలు గలిగిన ఇరాన్ ను ఆక్రమించు కోవడమే లక్ష్యంగా అమెరికా ఈ దాడులు ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. యుద్ధ ముప్పు ముంచుకొస్తుండడంతో దేశంలో ఆయిల్ కొరత ఏర్పడి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాగా ఇప్పటికే గృహ అవసరాలకు గ్యాస్ అందిస్తామని, వాణిజ్య, వ్యాపార, పరిశ్రమల నిర్వహణకు గ్యాస్ ఇవ్వలేమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేర్కొంటుండడంతో భయాందోళనలు నెలకొన్నట్లు స్పష్టం చేశారు. అయితే వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పై ఒత్తిడి తెచ్చి యుద్ధ నిలుపుదలకు ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. దేశంలో గ్యాస్ కొరతను ఎదుర్కోవడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ ధర్నాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మొట్ట శ్రీను గజ్వేల్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రం, నేతలు శ్రీనివాస్, పోతుల శంకరయ్య, నర్సింలు, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ యూనియన్ ప్రతినిధులు దేవేందర్, రజిత తమ దరఖాస్తులో ఎం సి సి ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ లకు గత 10 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రస్తుత నిత్యవసరాల దృష్ట్యా పరిశీలించి అందించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని 17వ వార్డు షంషేర్ నగర్ స్కూల్ చెందిన లక్ష్మణరావు తమ ప్రాంతంలోని ప్రభుత్వ వాటర్ ట్యాంక్ ను మున్సిపల్ అధికారుల సమన్వయం లేకుండా కూల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జి సమర్పించారు. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన కోట లక్ష్మి తన భర్త వికలాంగుడని, తన కుమారుడు 7వ తరగతి చదువుతూ గురుకుల పరీక్ష రాసాడని, సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని కొత్తూరు గ్రామ రైతులు తాము గత సీజన్ లో పండించిన సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాలలో విక్రయిం



చామని, ఇందుకు గాను బోనస్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహద్ హుస్సేన్ గ్రామ శివారులో తనకు గల భూమి నుండి కొంత భాగాన్ని ఇతరుల పేరుట అక్రమంగా పట్టా చేశారని, ఈ పట్టాను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు ఎన్నికలను నూతన సభ్యుల పేర్లు నమోదు చేసే వరకు నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన ఆలం మల్లేష్ తమ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న భూమిని వారు మరణించినందున వారసలమైన తమ పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన దుర్గమ్మ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా కార్యాలయాల సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని తెలిపారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులములు, షెడ్యూల్ తెగల వసతి గృహాలలో ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలపై దృష్టి సారించాలని, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతాలలో వరదల కారణంగా ఇబ్బందులకు గురయ్యే గృహ నివాసాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమర్పించే నివేదికల ఆధారంగా ప్రజా ప్రయోజనార్థం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి**
**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు**

వాస్తవం : చర్ల

బిజెపి ప్రభుత్వ వైఫల్యం కారణంగానే గ్యాస్ కొరత గ్యాస్ ధరలు పెరిగాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు మండిపడ్డారు. చర్ల మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ సమీపంలోని. పెరిగిన గ్యాస్ కొరతను పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఇరాన్ పై దాడులను ఆపాలని నిత్యవసర వస్తువుల ధరలనుతగ్గించాలని. డిమాండ్ చేస్తూ. సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మెయిన్ రోడ్డు పై రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను సైతం ఎత్తుకెళ్లి నిర్బంధించడం ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్ష దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణం అవుతున్న నరేంద్ర మోడీ అమెరికాను ఏమీ అనకుండా ఎవరి వద్ద సమృద్ధి తీసుకోవాలో పర్మిషన్ తీసుకోవాల్సి రావటం అమెరికాకు దాసోహమై దేశ సార్వభౌమత్యాన్ని మంట కలిపారని గ్యాస్ బండల తీవ్ర కొరత గ్యాస్ ధర ఒకేసారి 60 రూపాయలు పెంచడం గ్యాస్ బండలు తీవ్ర కొరత ఏర్పడడంతో హోటల్స్ హాస్టల్స్ మూతపడే పరిస్థితి దాపురించి మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారు అన్నారు దీనికి పూర్తి బాధ్యత నరేంద్ర మోడీ బాధ్యత రహితమైన విధానాలే కారణం అన్నారు. ఈ రాస్తారోకో నిరసన కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ. మండల కార్యదర్శి నూప పోతయ్య. సహాయ కార్యదర్శి లు. కోటి ముత్యాలరావు. చల్లా లక్ష్మీనారాయణ. కోడి రెక్కల రాజారావు. నరసింహా రావు. కూ సం దుర్గాప్రసాద్. నూ ప రాము రమణ. వెం కటేశ్వర్లు. సాయి. కృష్ణ. ప్రవీణ్. రాజు. తిప్పాపురం స ర్పంచ్. నుప సునీత. ఉప సర్పంచ్. కల్లూరి సీతారాము లు. తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలపై ఈ డీకి వినతి

## త్వరిత పరిష్కారం కోరిన సీఎంఓఏఐ ప్రతినిధులు

వాస్తవం : జైపూర్

జైపూర్: సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎంఓఏఐ (సింగరేణి అధికారుల సంఘం) ప్రతినిధులు యాజమాన్యానికి వినతి పత్రం సమర్పించారు. కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు అధికారుల సమస్యలపై ఈడీ (ఎస్టీపీపి) ద్వారాసీఎండీ నెఅవినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఎంఓఏఐ బ్రాంచ్ అధ్యక్షుడు డి. పంతులా మాట్లాడుతూ సింగరేణి అధికారులకు కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) తరహాలో జీతభత్యాలు, ఇతర ప్రయోజనాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇటీవల అమల వుతున్న పలు సదుపాయాలు వర్తింపజేయడం లేదని తెలిపారు. సీఐఎల్‌లో 2026 జనవరి నుంచి అమలులోకి వచ్చిన పే అప్‌గ్రేడేషన్‌ను ఇప్పటివరకు సింగరేణిలో అమలు చేయలేదన్నారు.ప్రతి ఏడాది చెల్లించాల్సిన పీఆర్‌పీ (పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే) 2021--22 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే చెల్లించారని, 2022--23 మరియు 2023--24



సంవత్సరాలకు సంబంధించిన చెల్లింపులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చెల్లింపులు ఆలస్యమవడంతో అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. టీఏ--డీఏ నిబంధనల సవరణలు, సెల్‌ఫోన్, స్పెక్టకిల్స్ రీయింబర్స్‌మెంట్ వంటి సదుపాయాలు సీఐఎల్‌లో అమలవుతున్నప్పటికీ సింగరేణిలో అమలు చేయడం లేదన్నారు.అలాగే సీఐఎల్‌లో అమలులో ఉన్న పదోన్నతి ఉత్తర్వులను కూడా సింగరేణిలో అమలు చేయడం లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, ఐఐటీ--ఐఐఎం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు సుమారు 2,200 మంది సింగరేణి అధికారులకు వర్తింపజేయడం లేదని తెలిపారు.క్రమశిక్షణా చర్యలపై తుది నిర్ణయాలు ఆలస్యమవడం, అనేక పదోన్నతి సమస్యలు పెండింగ్‌లో ఉండడం వల్ల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు యాజమాన్యం, మంత్రులు, ప్రజాప్రతినిధులను కలిసినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జీఎం ఎం. నరసింహారావు, జీఎం (పీసీఎస్ ఓ అండ్ ఎం) ఎం. మదన్‌మోహన్, డీజీఎం (సి ఓ ఐ) శివప్రసాద్, డీజీఎం (ఎఫ్‌జీడి) పి. మహేందర్, డీజీఎం (ఫైనాన్స్) శ్రీధర్, 800 మెగావాట్ల కోఆర్డినేటర్ వేణుగోపాల్, ఎస్‌ఈ (సివిల్) బి. రాము, పాత్రుడు, ఎస్వో టు ఈడీ కే. వెంకటయ్య, ఎస్వో టు జీఎం బి. శంకర్, సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే సామెల్ ఇంటిపై దాడి హేయమైన చర్య

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ కన్వీనర్ లక్ష్మయ్య

వాస్తవం : తిరుమలగిరి

సోమవారం హైదరాబాదు లోని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటి పై మతోన్మాద బిజెపి గుండాలు, కార్యకర్తలు దాడి చేయటం ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ కన్వీనర్ కందుకూరి లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొన్న గాంధీభవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడిన విషయానికి నిన్న ఎమ్మెల్యే మందుల సామెల్ పత్రికా ముఖంగా వివరణ ఇచ్చినా గాని, కొందరు మతోన్మాద ఉగ్రవాదులు కావాలని కుట్రపూరితంగా దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి చేయడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఇది ము మ్మాటికీ పిరికిపంద చర్య అని ఈ దాడికి పూర్తిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధ్యత వహించాలని, తక్షణమే ఎమ్మెల్యే మందుల సామిల్ కు క్షమాపణ చెప్పాలని లేనియెడల యావ త్తు తెలంగాణ రాష్ట్రంలోని బీజేపీ నేతల ఇండ్లను దళిత సం ఘాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలి సి అష్టదిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.



# ఇండో-యూఎస్ ట్రేడ్ డీల్ రద్దు చేయాలి




## యూత్ కాంగ్రెస్

వాస్తవం : జైపూర్

దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఇండో--యూఎస్ ట్రేడ్ డీల్‌ను వెంటనే రోల్ బ్యాక్ చేయాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించినట్లు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. అలాగే యూత్ కాంగ్రెస్ నేషనల్ ఇంచార్జ్ మనీష్ శర్మ, అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖాలిద్ అహ్మద్, అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులు, కార్మికులు, యువతకు వ్యతిరేకంగా పనిచేస్తోందని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. దీంతో దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు రాకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. ఫ్యాక్టరీలు స్థాపించకపోవడం వల్ల ఈ ప్రాంత యువతకు రావాల్సిన ఉద్యోగ అవకాశాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ యువత, రైతులు, కార్మికుల హక్కుల కోసం యూత్ కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్వి హరికృష్ణ యాదవ్, ఆమెర్ సోహెల్‌తో పాటు దేశ నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదాపూర్ ఆదిత్య నగర్ ముస్లింలకి రంజాన్ తోఫా పంపిణీ

వాస్తవం : శేరిలింగంపల్లి

రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో గల మసీదు వద్ద జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు ల తో క లిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థ నలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరిమణులకు పండుగను ధనిక ,పేద భేదం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని , ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, రంజాన్ మాసం ఉపవాసంతో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లిల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగినది అని, ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదు గ లకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని ఆ అల్లా కరుణకటాక్షాలు పొందేందుకు అల్లా కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు పాల్గొన్నారు.



వాస్తవం



# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వాస్తవం : మంచిర్యాల

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై తమ వినతిపత్రాలు సమర్పించారు. ఎంసీసీ ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ ఉద్యోగులకు గత 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని షంషేర్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ వాటర్ ట్యాంక్‌ను కూల్చివేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలని వినతి అందజేశారు. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన కోట లక్ష్మి తన కుమారుడికి గురుకుల పాఠశాలలో సీటు కల్పించాలని కోరారు. కోటూరు గ్రామ రైతులు గత సీజన్‌లో విక్రయించిన సన్న రకం వడ్లకు బోనస్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహద్ హుస్సేన్ తన భూమిలో కొంత భాగాన్ని అక్రమంగా ఇతరుల పేరిట పట్టా చేశారని దానిని రద్దు చేయాలని కోరారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి మత్స్య సహకార సంఘ సభ్యులు కొత్త సభ్యుల నమోదు వరకు ఎన్నికలను నిలిపివేయాలని వినతి సమర్పించారు. అదేవిధంగా సర్వాయిపేట గ్రామానికి చెందిన ఆలం మల్లేష్ కుటుంబ సభ్యుల మరణంతో భూమిని వారసుల పేర్లకు మార్చాలని, జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన దుర్గమ్మ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖల అధికారులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలపై స్పందించాలని తెలిపారు. వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. నీటిపారుదల, వ్యవసాయం, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలపై దృష్టి సారించాలని, లోతట్టు ప్రాంతాల్లో వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే గృహాలను గుర్తించి నివేదిక సమర్పించాలని తెలిపారు. ఆయా శాఖల నివేదికల ఆధారంగా ప్రజా ప్రయోజనార్థం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## గాలికుంటు నివారణ టీకాల ప్రచార రథం ప్రారంభం




వాస్తవం : సిరిసిల్ల

పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిద్ధం చేసిన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ....పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి రోగాల బారి నుంచి జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, నాలుగు నెలల వయసు దాటిన ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథంతో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్



వాస్తవం : రాజేంద్రనగర్

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ అత్తాపూర్ రాంబాగ్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. సోమవారం మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తో కలిసి పాఠశాలలోని అన్ని తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నవీన్ నికోలస్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసస్థాయిని పరీక్షించారు. మెరుగైన బోధనా విధానంతో విద్యార్థుల అభ్యాసస్థాయిని పెంచాలన్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని తక్షణమే సరి చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని సూచించారు. మౌలిక వసతుల విషయంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదనంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాంతంలో ఉన్న ప్రతిపాదిత పాఠశాల స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు.

# 22న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సీఎం ప్రారంభోత్సవం



## సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో

వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ నెల 22 వ తేదీన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోనీ నర్మేట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేయనున్నారు. నర్మేట లో ఏర్పాట్ల పై సెక్రటేరియట్ లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ల ఆధ్వర్యంలో సోమవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు. నర్మెట లో మూడు రోజుల పాటు (20,21,22) ఏర్పాటు చేసే స్టాల్స్ ,రైతులకు అవగాహన సదస్సులు తదితర అంశాలపై చర్చించినారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. వీరితోపాటు మరికొంత మంది రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు పాల్గొననున్నారు. 22 వ తేదీన సీఎం చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, సభ ఏర్పాట్లు , రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, రవాణా సౌకర్యాలుపై చర్చ 22 వ తేదీ సభ లో రైతుల ఖాతాలో రైతు భరోసా నిధుల విడుదల తదితర అంశాలపై చర్చ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం





## నాగంపేట్ గ్రామంలో వైద్య సేవలు

వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 'ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలు కొనసాగాయి. అందులో భాగంగా సోమవారం రోజు ఉదయం మండలంలోని నాగంపేట్ గ్రామంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను స్థానిక గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున సత్కరించడం జరిగిందని గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్ తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పంచాయతీ కార్మికులకు ఆరోగ్య సేవ దృష్ట్యా వైద్య పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చిల్క గౌతమి, ఉప సర్పంచ్ పంతంగి మదన్ కుమార్, ఏఎన్ఎం సుకన్య, వార్డు సభ్యులు గంగామణి, లక్ష్మి, నారాయణ, భూమేష్, రాజు, సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

# రుద్రంగిలో బీజేపీ నిరసన

## ప్రజా సమస్యల పరిష్కారానికి తహశీల్దారర్‌కు వినతి




వాస్తవం : రుద్రంగి

రుద్రంగి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కర్ణ బత్తుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి మరియు రైతు భరోసా వంటి పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయంలో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యం వల్ల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్యాల శ్రీనివాస్, గండి శ్రీనివాస్, బలగం శ్రీధర్, అల్లూరి అశోక్ రెడ్డి, లౌడ్య శ్రీనివాస్, అక్కినపల్లి నర్సయ్య, బాసని దయానందం, మరిపెల్లి దశరథం, రాచకొండ గంగనరసయ్య, గసికంటి వెంకటి, చెట్పల్లి జనార్దన్, కాసోజు వంశీ, మోతె నితిన్, నేవూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఆదర్శ సెంట్రింగ్ మేస్త్రీలు యూనియన్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామానికి చెందిన వల్లపు సత్తయ్య (49) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న ఆదర్శ సెంట్రింగ్ మేస్త్రీలు యూనియన్ మృతుడి సభ్యులు పరామర్శించి ,రూ. 10,వేల ఆర్థిక సహాయం అందజేసి అసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కప్ప చంద్ర, యూనియన్ సభ్యులు మన్నె నర్సింలు,గడ్డం స్వామి, మల్లేశం,గోవిందం కన్నయ్య,సూరారం రాజు,సిద్దిరాల యాదగిరి, హేమా కనకయ్య, బుడిగే నర్సింలు, శివులు, బోయినీ నర్సింలు, తిగుల్ సురేష్, బుడిగే నరేష్,మద్దూరి బాబు తదితరులున్నారు.

# ఫోర్జరీ అంటూ తప్పుడు ఆరోపణలు

## సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్



వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫోర్జరీ జరిగిందంటూ ఈ మధ్య కాలంలో వస్తున్న ఆరోపణలను స్థానిక పాలక వర్గం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సోమవారం ఇట్టి వ్యవహారంపై సర్పంచ్ కొమ్ముల సాయవ్వ, ఉప సర్పంచ్ బ్రమ్మదండి చిన్నయ్య స్థానిక వార్డు సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో స్పష్టతనిచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో, ఇతర పాలనా వ్యవహారాల్లో ఎలాంటి ఫోర్జరీకి తావులేదని స్పష్టం చేశారు. ఇది కేవలం రాజకీయ ఉద్దేశంతోనే కొందరు తమపై బురదజల్లుతున్నారని ఆరోపించారు. ఒకవేళ పంచాయతీ కార్యాలయంలో ఫోర్జరీ జరిగిందని ఆరోపణలు చేస్తున్న వారు తమ ముందుకు రావాలన్నారు. తప్పుడు ఆధారాలతో ఆరోపించవడం సరైంది కాదన్నారు. ఆధారాలు లేకుండా రాజకీయ దురుద్దేశంతో, వ్యక్తిగత కక్ష్యలతో పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తే ఉరుకోబోమన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఐక్యం తో అభివృద్ధి పనులలో ముందుకు వెళ్తుంటే ఇలాంటి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుతగులుతూ, అబద్ధపు ఆరోపణలు చేస్తే చట్టప్రకారం అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల సాయవ్వ, ఉప సర్పంచ్ బ్రమ్మదండి చిన్నయ్య వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో దీక్ష స్వీకారణ




వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ దీక్ష స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16 మంది స్కౌట్స్, 16 మంది గైడ్స్ దీక్ష స్వీకారం చేశారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా వారికి స్కౌట్స్ అండ్ గైడ్స్ దుస్తులను పంపిణీ చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ, ప్రకృతి, జంతువుల పట్ల దయాగుణం, వృద్ధుల పట్ల సేవాభావం అనే విలువలను పెంపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా, అనురాధ, తిరుపతి, గైడ్ టీచర్ కొండికొప్పుల మంజుల, స్కౌట్ మాస్టర్ తడుకల సురేష్, తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

## పుస్తకాల నర్సింగ్ రావు



వాస్తవం : రాజేంద్రనగర్

మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి, రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజేంద్రనగర్ బుద్వేల్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పుస్తకాల నర్సింగ్ రావు మాట్లాడుతూ... ఇస్లామిక్ దేశమైన ఇరాన్ పై అమెరికా యుద్ధం చేస్తున్న కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి కొరత ఏర్పడిందని అన్నారు. దీన్ని సాకుగా చేసుకొని సామాన్యుడిపై గ్యాస్ ధరల భారాన్ని మోపడం మోడీ ప్రభుత్వానికి సరికాదని హితవు పలికారు. భారత్ కు మిత్రదేశమైన ఇరాన్ ను వదిలేసి అగ్రరాజ్యమైన అమెరికాకు వంత పాడడం సరికాదని చెప్పుకొచ్చారు. గోదావరి ఒడ్డున గ్యాస్ నిక్షేపాలను అదానికి కట్టబెట్టి పైప్లైన్ల ద్వారా గుజరాత్ రాష్ట్రానికి తరలించకపోతున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రణించలేని మోడీ ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ఇది చాలదన్నట్టు మునిగే నక్కపై తాటికాయ పడ్డట్టు గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటని పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జే.ఆనంద్ గౌడ్, జే. విజయ్ ఆనంద్ గౌడ్, సయ్యద్ కాజా, ఎండి సలీం, జి. సత్యం, పాండు, సదానంద గౌడ్, మౌనిక, వాణి, పుష్పా, శాలిని, శాంతమ్మ, ఎండి సాబీర్, ఇంద్ర, జంగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న కళ్యాణోత్సవం



కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

వాస్తవం : శేర్లింగంపల్లి

చేగురి లక్ష్మీనారాయణ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి మదీనగూడలో మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ మల్లికార్జున శ్రీ బ్రహ్మరాంబ శ్రీ లవివాహ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. స్వామివారి కళ్యాణం అనంతరం అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రజాప్రతినిధులకు,బంధుమిత్రులకు,భక్తులకు, చేగురి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వాస్తవం : మంచిర్యాల

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో ఉన్న ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారంగా అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం హాజీపూర్ మండలం చందనాపూర్‌లోని పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండల రెడ్డి సంఘం అధ్యక్ష పదవికి నలుగురు పోటీ









వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఈ నెల 28వ తేదీన రైతు చర్చా మండలిలో ఓటింగ్ పద్ధతిలో జరగనున్న ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలకు నలుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. నామినేషన్ల దాఖలు చేసే చివరి రోజు సోమవారం కావడంతో అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వంగ శ్రీకాంత్ రెడ్డి, పదిర గ్రామానికి చెందిన కుంభాల సుధాకర్ రెడ్డి, గొల్లపల్లి గ్రామానికి చెందిన గోగూరి శ్రీనివాస్ రెడ్డి, బండలింగంపల్లి గ్రామానికి చెందిన జంగ పద్మా రెడ్డి లు అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు చేసినట్లు కోర్ కమిటీ సభ్యులు రాగుల ఎల్లారెడ్డి, జంకె ప్రవీణ్ రెడ్డి, జంగ ఆంజిరెడ్డి తెలిపారు. అధ్యక్ష పదవికి జరుగుతున్న ఈ పోటీలో ముఖ్యంగా వంగ శ్రీకాంత్ రెడ్డి, కుంభాల సుధాకర్ రెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ రసవత్తరంగా సాగనున్నట్లు తెలుస్తోంది.

# వేసవికాలంలో భక్తులకు ప్రత్యేక సదుపాయాలు

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో చర్యలు



వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి కాలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయంలో ఏర్పాట్లపై సోమవారం ఆలయ ఈవో ఎల్ రమాదేవి పరిశీలించారు. ఆలయానికి వచ్చే భక్తులకు సమాచారాన్ని సులభంగా అందించేందుకు వాట్స్ ఆఫ్ సేవలను ప్రారంభించారు. భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన స్కానర్‌ను స్కాన్ చేయడం ద్వారా, లేదా 8736936969 నంబర్‌కు "హై" అని మెసేజ్ పంపితే ఆలయానికి సంబంధించిన పూర్తి వివరాలు అందే విధంగా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా వేసవి వేడి నుంచి భక్తులకు ఉపశమనం కలిగేలా ఆలయ ప్రాంగణంలో రెండు భారీ ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఫ్యాన్లు, లైటింగ్ సదుపాయాలు కల్పించారు. "రాజన్న జలప్రసాదం" పేరుతో రెండు త్రాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే భక్తులు నిలబడే క్యూలైన్ల వద్ద త్రాగునీటి నల్లాలను ఏర్పాటు చేశారు. కూల్ బబ్బుల్స్ ద్వారా సేవకులను నియమించి ఆలయంలోని వివిధ ప్రాంతాల్లో భక్తులకు త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు విశ్రాంతి తీసుకునేలా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భీమేశ్వర సదన్‌లో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి అక్కడి నుంచి భక్తులకు మరియు ఆలయ కార్యాలయాలకు త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. ఈ ఏర్పాట్లతో భక్తులు.

# గ్రామపంచాయతీ వర్కర్లకు సన్మానం



వాస్తవం : దౌల్తాబాద్

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ వర్కర్లను సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సమర్థంగా నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న వర్కర్లను అభినందిస్తూ వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారు గ్రామ ప్రజలకు సేవలు అందిస్తూ శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి గ్లౌజు కిట్లను కూడా అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (రైజ)లో గ్రామపంచాయతీ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేంపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
## లింగ నిర్ధారణ చేస్తే జైలు శిక్ష
## జిల్లా వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ ఎస్ రజిత



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రాజిత, డిప్యూటీ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నాగేంద్రబాబు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ల నిర్వాహకులకు రేడియాలజిస్టులకు పలు కీలక సూచనలు చేశారు. తనిఖీల్లో భాగంగా అధికారులు మాట్లాడుతూ..నిబంధనల ప్రకారం ప్రతి రేడియాలజిస్ట్ కేవలం రెండు ఆసుపత్రులలో మాత్రమే స్కానింగ్ సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఫారం-ఎఫ్ ఆడిట్ నిర్వహణలో గర్భిణీ స్త్రీల రిఫరల్ స్లిప్పులు, స్కానింగ్ ఫిలింలను తప్పనిసరిగా జతపరచాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లో నమోదైన మిషన్ నంబర్ ప్రస్తుతం వినియోగిస్తున్న స్కానింగ్ మిషన్ నంబర్ ఖచ్చితంగా సరిపోలాలని వారు సూచించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరించారు. పి.సి.పి.ఎన్.డి.టి చట్టం ప్రకారం ఎవరైనా లింగ నిర్ధారణకు పాల్పడితే వారికి రూ. 10 వేలు జరిమానాతో పాటు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# ట్రంప్ దిష్టి బొమ్మ దహనం

## యుద్ధం ఆపాలని నిరసన

వాస్తవం : అడ్డగూడూరు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ సిపిఐ అడ్డగూడూరు మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి చెడే చంద్రయ్య మాట్లాడుతూ... ప్రపంచ వనరులను కొల్లగొట్టడానికి, ప్రపంచ వాణిజ్య, రాజకీయ, ఆర్థిక ఆధిపత్యం కోసం అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు మారణహోమం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకొని యుద్ధం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ మండల సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న సిపిఐ నాయకులు కాంచనపల్లి ఉపసర్పంచ్ బెల్లి శ్రీకాంత్ బొడ్డు గూడెం శాఖ కార్యదర్శి సోలిపురం నాగిరెడ్డి , రైతు సంఘం మండల కార్యదర్శి బోనుగ సుదర్శన్ రెడ్డి దళిత హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ చెడే సుందర్ , చుక్క సోమయ్య, అంజయ్య , ఎల్లంల లింగయ్య, ఏఐటీయూసీ నాయకులు ఎడ్ల వెంకటయ్య సిపిఐ నాయకులు ఎల్లంల బిక్షమయ్య , మహేష్, నక్క లింగయ్య,భాషబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధికై ఆన్ లైన్ లో దరఖాస్తులు

వాస్తవం : ముప్కాల్

మండలంలోని ఎస్సి వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి యువకులు స్వయం ఉపాధి కోసం ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడివో రమేష్ సోమవారం రోజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికలో భాగంగా ఒక రేషన్ కార్డుకు ఒకరే అర్హులని అన్నారు. వ్యవసాయ రంగం పరికరాల కోరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21 నుంచి 60 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. శిక్షణ కోరకు 18 నుంచి 45 ఏళ్ల వారై ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారి వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలకు మించకుండా వుండాలని తెలిపారు. బ్యాంకు సమ్మతి అవసరం అన్నారు. దరఖాస్తులు చేసుకునే వారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఈ నెల 24 లోపు ఆన్ లైన్ వెబ్సైట్ https://tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మరిన్ని వివరాలకు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# వ్యక్తి మల్లన్న స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత కౌశిక్ హరి





వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం విస్సంపేట గ్రామంలో వ్యక్తి మల్లన్న స్వామి పట్నాల పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక నేత కౌశిక్ హరి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చినటువంటి నాయకులు కౌశికు హరి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అందరూ కూడా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా మల్లన్న స్వామి ఆశీస్సులు కలిగించాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత కౌశిక్ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్మిక నేత కౌశిక్ హరి, మద్దిరాల మాజీ సర్పంచ్ సందన వేణి మల్లేష్, కరివేద శ్రీనివాస్ రెడ్డి, బరువు పట్టి తిరుపతి ,మూదం తిరుపతి, మేకల శ్రీనివాస్, గాలికి ప్రసాద్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

